



EVENING EDITION

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
బుధవారం
08 జనవరి 2025
పేజీలు: 02



## నేను వచ్చేలోపు వాళ్లను వదిలేయాలి: ట్రంప్ వార్నింగ్

గాజాలోని హమాస్ లీడర్లకు అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. తాను ప్రమాణస్వీకారం చేసే సమయానికి (జనవరి 20) ముందే బందీలను వదిలిపెట్టాలని స్పష్టం చేశారు. లేదంటే పశ్చిమాసియాలో ఆకస్మిక దాడులు జరుగుతాయని హెచ్చరించారు. కాగా అమెరికా బందీలను విడిచిపెట్టేందుకు అగ్రరాజ్య ప్రతినిధులతో హమాస్ చర్చలు కొనసాగుతున్నాయి.



## రాసిచ్చిన ఆస్తి వెనక్కి తీసుకోవచ్చు!

వయసు మీదపడిన తల్లిదండ్రులను పిల్లలు పట్టించుకోకపోతే వారికి రాసిచ్చిన ఆస్తి వెనక్కి తీసుకోవచ్చు. ఈ మేరకు సబ్ రిజిస్ట్రార్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 2007 సీనియర్ సిటిజన్ల చట్టం ప్రకారం తమను పిల్లలు సరిగా చూసుకోవట్లేదని తల్లిదండ్రులు ట్రైబ్యునల్ అధికారిగా ఉండే RDOకు ఫిర్యాదు చేయవచ్చు. విచారణలో నిజమని తేలితే RDO ఇచ్చే ఆదేశాల ఆధారంగా సబ్ రిజిస్ట్రార్లు ఆస్తి డాక్యుమెంట్లను రద్దు చేస్తారు.

## హైదరాబాద్‌లో 11 చైనా వైరస్ కేసులు

HYDలో గతేడాది DECలోనే hMPV కేసులు నమోదైనట్లు ఓ ప్రైవేట్ ల్యాబ్ వెల్లడించింది. 258 మందికి శ్వాసకోశ వైద్య పరీక్షలు చేయగా 11 శాంపిల్స్‌లో hMPV పాజిటివ్ అని తేలిందని మణి మైక్రో బయాలజీ ల్యాబ్ తెలిపింది. వారు ఇప్పటికే డిశ్చార్జ్ అయ్యారని చెప్పింది. ఈ వైరస్ కొత్తదేం కాదని, ప్రజలు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని పేర్కొంది. hMPV ఇండియాలో ఎప్పటి నుంచో ఉందని ICMR కూడా వెల్లడించిందని వివరించింది.





## ఎల్లుండి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్

పెండింగ్ బకాయిలు చెల్లించకుంటే ఈనెల 10 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని ప్రభుత్వానికి ప్రైవేటు ఆసుపత్రులు తేల్చి చెప్పాయి. ఏడాదిగా ఆరోగ్యశ్రీ, EHS, JHS కింద రూ.1000Cr పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నాయి. దీంతో ఆసుపత్రులు నడిపే పరిస్థితులు లేకుండాపోయాయని వెల్లడించాయి. కాగా ఏడాదిలో రూ.920Cr బిల్లులు చెల్లించామని, మరో రూ.450-500 కోట్లు మాత్రమే పెండింగ్ ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.




## లోన్లు తీసుకునేవారికి గుడ్‌న్యూస్

లోన్లపై వడ్డీరేట్లకు సంబంధించి కస్టమర్లకు హెచ్‌డీఎఫ్‌సీ ఉపశమనం కలిగించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్స్ ను 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఫలితంగా లోన్లపై వడ్డీ రేట్లు స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం హెచ్‌డీఎఫ్‌సీ ఎంసీఎల్ఎర్ 9.15% నుంచి 9.45% వరకు ఉన్నాయి. సవరించిన వడ్డీ రేట్లు మంగళవారం నుంచే అమల్లోకి వచ్చాయి. ఎంసీఎల్ఎర్‌ను బట్టే బ్యాంకులు వివిధ రకాల లోన్లపై వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయి.

## రాబోయే 5 రోజులు జాగ్రత్త!

రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఉత్తరాది జిల్లాల్లో పొగమంచు విపరీతంగా ఉంటోంది. రాబోయే 5 రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఐఎండీ తెలిపింది. సంగారెడ్డి, కొమురం భీమ్ జిల్లాలకు ఆరెంజ్, మిగతా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. పలు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 5 డిగ్రీల వరకు, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లో 7-9 డిగ్రీల వరకు తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.



## జనాభా తగ్గుదలపై ఎలాన్ మస్క్ ఆందోళన

ప్రపంచ వ్యాప్తంగా జనాభా తగ్గుదలపై అపరకుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సవాళ్లలో ఇది ఒకటిగా పేర్కొన్నారు. జనాభా క్షీణతకు సంబంధించిన ఓ గ్రాఫ్‌ను టెస్లా ఓనర్స్ సిలికాన్ వ్యాలీ ఎక్స్‌లో పోస్టు చేసింది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్, చైనా సహా నైజీరియా, అమెరికా, ఇండోనేషియా, పాకిస్థాన్ వంటి కీలక దేశాల్లో 2018 నుంచి 2100 మధ్య జనాభాలో ఎలాంటి మార్పులు ఉండనున్నాయనే దాన్ని ఈ గ్రాఫ్‌లో చూపించారు. ముఖ్యంగా భారత్, చైనా దేశాల్లో 2100 నాటికి జనాభా క్షీణత తీవ్రంగా ఉంటుందని ఆ గ్రాఫ్‌లో అంచనా వేశారు. ఈ గ్రాఫ్‌ను పోస్టు చేసిన టెస్లా ఓనర్స్ సిలికాన్ వ్యాలీ.. 'జనాభా తగ్గుదల మానవాళికి అత్యంత ముప్పు' అని పేర్కొంది. ఈ ట్వీట్‌ను రీపోస్ట్ చేసిన మస్క్.. 'అవును' అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.




## ఇస్రో కొత్త ఛైర్మన్‌గా వీ.నారాయణన్

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కొత్త ఛైర్మన్‌గా వీ నారాయణన్‌ను నియమించారు. ప్రస్తుతం ఇస్రో చీఫ్ ఎస్ సోమనాథ్ స్థానంలో ఈనెల 14వ తేదీన ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. అంతరిక్ష శాఖ కార్యదర్శిగా కూడా నారాయణన్‌ను నియమించారు. లిక్విడ్ ప్రొపల్సన్ సిస్టమ్స్ సెంటర్(ఎల్‌పీఎస్సీ) అధిపతిగా ఉన్న నారాయణన్.. రెండేళ్ల పాటు ఇస్రో చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నట్లు క్యాబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ మంగళవారం రిలీజ్ చేసిన ఓ నోటిఫికేషన్‌లో పేర్కొన్నది. స్పేస్ కమీషన్‌కు కూడా ఆయన ఛైర్మన్‌గా కొనసాగనున్నారు. క్రయోజనిక్ ఇంజిన్ అభివృద్ధిలో నారాయణన్ కీలక పాత్ర పోషించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ సెక్రటరీగా సోమనాథ్ .. జనవరి 14, 2022లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన మూడేళ్ల పాటు ఆ విధులను నిర్వర్తించారు. ఇస్రో కొత్త చీఫ్‌గా నియమితుడైన నారాయణన్.. ఇస్రోలో నిష్ణాత శాస్త్రవేత్తగా పేరున్నది. ఆయన సుమారు నాలుగు దశాబ్దాల నుంచి ఇస్రోకు సేవలు అందిస్తున్నారు. విశేష అనుభవం ఉన్న ఆయన.. అనేక కీలక పోస్టుల్లోనూ బాధ్యతలు నిర్వర్తించారు. రాకెట్, స్పేస్‌క్రాఫ్ట్ ప్రొపల్సన్ టెక్నాలజీలో నారాయణన్‌కు అద్భుతమైన అనుభవం ఉన్నది.జీఎస్ఎల్వీ ఎంకే 3 వెహికల్‌కు చెందిన సీ25 క్రయోజనిక్ ప్రాజెక్టుకు డైరెక్టర్‌గా చేశారు. ఆయన నాయకత్వంలోనే ఇస్రో బృందం విజయవంతంగా సీ25 స్టేజ్‌ను డెవలప్ చేసింది. జీఎస్ఎల్వీ మాక్ 3 రాకెట్ అభివృద్ధిలో సీ25 స్టేజ్ కీలకమైందిగా నిలిచింది. రాకెట్ అండ్ స్పేస్ క్రాఫ్ట్ ప్రొపల్సన్ నిపుణుడైన నారాయణన్.. 1984లో ఇస్రోలో చేరారు. తన కెరీర్ ఆరంభంలో ఆయన విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లోని.. సాలిడ్ ప్రొపల్సన్ సౌండింగ్ రాకెట్స్, ఆగుమెంటెడ్ శాటిలైట్ లాంచ్ వెహికిల్(ఏఎస్ఎల్వీ), పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికిల్(పీఎస్ఎల్వీ)లో పనిచేశారు. క్రయోజనిక్ ఇంజినీరింగ్‌లో ఆయన ఎంటెక్ పూర్తి చేశారు. ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఆయన ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఆ తర్వాత లిక్విడ్ ప్రొపల్సన్ సిస్టమ్స్ సెంటర్‌లోని క్రయోజనిక్ ప్రొపల్సన్ ఏరియాలో చేరారు.

**40 ఏళ్ల అనుభవం.. చివరికి ఇస్రో ఛైర్మన్‌గా..**

ఇస్రో కొత్త ఛైర్మన్‌గా నియమితులైన వి.నారాయణన్ ప్రస్తుతం సంస్థలోని లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్(LPSC) డైరెక్టర్‌గా ఉన్నారు. 1984లో ఇస్రోలో చేరిన ఆయన 40 ఏళ్లుగా పలు కీలక స్థానాల్లో పనిచేశారు. నారాయణన్ సారథ్యంలోనే GSLV Mk-3 ద్వారా C25 క్రయోజెనిక్ ప్రాజెక్టు విజయవంతమైంది. అలాగే చంద్రయాన్-2, 3, ఆదిత్య స్పేస్‌క్రాఫ్ట్ మిషన్లకు నారాయణన్ నాయకత్వంలోని బృందమే ప్రొపల్షన్ సిస్టమ్స్‌ను రూపొందించింది.



## చనిపోయిన జవాన్లలో ఐదుగురు మాజీ మావోలు

ఛత్తీస్‌గఢ్ బీజాపూర్‌లో సోమవారం మావోయిస్టులు ఐఈడీ పేల్చడంతో 8 మంది జవాన్లు చనిపోయిన <<15079768>>విషయం<<>> తెలిసిందే. అయితే వీరిలో ఐదుగురు మాజీ మావోయిస్టులని పోలీసులు తెలిపారు. జనజీవన స్రవంతిలో కలిసిన మావోలను డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్‌లుగా పోలీసు శాఖ నియమించుకుంటుంది. అలా చేరిన బయన్ సోఢీ, పండరురామ్ పొయం, డుమ్మా మార్కం, బుద్రామ్ కొర్సా, సోమడు వెట్టి ఈ ఘటనలో చనిపోయారు.



## మావోయిస్టుల ముప్పు..

### ఏపీ సీఎం చంద్రబాబు భద్రతలో కీలక మార్పులు

ఏపీ సీఎం చంద్రబాబు భద్రతలో కీలక మార్పులు జరిగాయి. మావోయిస్టుల నుంచి ముప్పు ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్‌లో మార్పులు చేశారు. సీఎం భద్రతావలయంలోకి బ్లాక్ క్యాట్ కమాండోలు, ఎన్ఎస్‌జీ, ఎస్ఎస్‌జీ సిబ్బందికి అదనంగా ఇప్పుడు కౌంటర్ యాక్షన్ బృందాలు కూడా వచ్చి చేరాయి. భద్రత కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, సీఎం రక్షణ విషయంలో రాజీపడకుండా కౌంటర్ యాక్షన్ బృందంలోని ఆరుగురు కమాండోలు విధుల్లో ఉండనున్నారు. వీరు ప్రధాని భద్రతను పర్యవేక్షించే ఎస్‌పీజీ శిక్షణలో రాటుదేలారు. వీరికి ప్రత్యేక డ్రెస్ కోడ్‌నూ అమలు చేస్తున్నారు. నలుపు రంగు చొక్కా, ముదురు గోధుమ రంగు ప్యాంట్‌ను ధరిస్తారు. ఎమర్జెన్సీ టైమ్‌లో మొదటి వలయంలో ఉండే ఎన్ఎస్‌జీ, రెండో వలయంలో ఉండే ఎస్ఎస్‌జీ సిబ్బంది ముఖ్యమంత్రిని రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలిస్తే.. బయట నుంచి దాడి చేసే వారిని సమర్థంగా ఎదుర్కోవడంపై కౌంటర్ యాక్షన్ టీమ్ దృష్టి సారిస్తుంది.

## లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు..

### సల్మాన్ ఖాన్ ఇంటికి బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్

బాలీవుడ్ స్టార్ హీరో కండల వీరుడు సల్మాన్ ఖాన్ గత కొన్ని రోజులుగా గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నాడు. అతని సినిమా సూపర్ హిట్ అయ్యి చాలా రోజులైంది. చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అవుతున్నాయి. దీనికి తోడు వ్యక్తిగత జీవితంలోనూ సల్మాన్ ఇబ్బందుల ఎదుర్కొంటున్నాడు. ముఖ్యంగా లారెన్స్ బిష్ణోయ్, అతని సహచరులు సల్మాన్ ఖాన్‌ను చంపుతామంటూ బెదిరిస్తున్నారు. ఇప్పటికే సల్మాన్ ఖాన్ సన్నిహితులు, ప్రముఖ రాజకీయ నాయకుడైన బాబా సిద్ధిఖీని బిష్ణోయ్ అనుచరులు హతమార్చారు. సల్మాన్ ఖాన్‌కు పదే పదే బెదిరింపు లేఖలు వస్తున్నాయి. అయినా తన సినిమా షూటింగ్ పనులు కొనసాగిస్తున్నాడు. కాగా కొన్ని నెలల క్రితం సల్మాన్ ఖాన్ ఉంటోన్న గెలాక్సీ అపార్ట్ మెంట్ పై కొందరు దుండగులు దాడి చేశారు. అపార్ట్ మెంట్ లోని గాజు కిటికీలపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపి పరారయ్యారు. మళ్లీ అలాంటి దాడి జరిగే అవకాశం ఉండడంతో ఇప్పుడు సల్మాన్ ఖాన్ తన నివాసానికి బుల్లెట్ ప్రూఫ్ అద్దాలు అమర్చారు. తాజాగా గెలాక్సీ అపార్ట్మెంట్ కిటికీలకు బుల్లెట్ ప్రూఫ్ గ్లాసెస్ ఏర్పాటు చేశారు. దీంతో పాటు సల్మాన్ ఖాన్ ఇంటి భద్రతను కూడా పెంచినట్లు సమాచారం. గతేడాది సల్మాన్ ఖాన్ తన కారులో కొన్ని భద్రతా మార్పులు కూడా చేశాడు. ప్రస్తుతం బుల్లెట్ ప్రూఫ్ కారును సల్లూ భాయ్ ఉపయోగిస్తున్నాడు. అంతేకాకుండా తమ కార్లన్నింటికీ బుల్లెట్ ప్రూఫ్ గ్లాసెస్ అమర్చాడు. ఇక ముంబై పోలీసుల నుండి లైసెన్స్ పొందిన గన్ కూడా తీసుకున్నాడు సల్మాన్. అలాగే మహారాష్ట్ర ప్రభుత్వం కూడా సల్మాన్ ఖాన్‌కు అదనపు భద్రతను కల్పించింది.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM




## విశాల్ ఆరోగ్యంపై నటి కుష్బూ క్లారిటీ

విశాల్ ఆరోగ్యంపై ఫ్యాన్స్‌లో ఆందోళన నెలకొన్న వేళ నటి కుష్బూ క్లారిటీ ఇచ్చారు. '11 ఏళ్ల తర్వాత తన 'మదగజరాజు' మూవీ రిలీజ్ అవుతుందని డెంగ్యూతో బాధపడుతున్నా విశాల్ ఈవెంట్‌కు వచ్చారు. 103డిగ్రీల టెంపరేచర్ కారణంగా వణికారు. ఈవెంట్ తర్వాత ఆస్పత్రికి తీసుకెళ్లగా కోలుకుంటున్నారు. కంగారు పడాల్సిన అవసరం లేదు. వ్యూస్ కోసం విశాల్ ఆరోగ్యంపై కొందరు తప్పుడు వార్తలు రాస్తున్నారు' అని నటి అసహనం వ్యక్తం చేశారు.

## సర్టిఫికెట్లు ఆపితే విద్యాసంస్థలఅఫిలియేషన్‌రద్దు!

అడ్మిషన్ల వేళ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోవడం, ఫీజు కట్టలేదని సర్టిఫికెట్లు ఆపుతున్నట్లు ఫిర్యాదులు రావడంపై కాలేజీలపై ప్రభుత్వం సీరియస్ అయింది. అదనపు ఫీజుల వసూలు, రీయింబర్స్‌మెంట్ వర్తించే వారినీ ఫీజు కట్టాలని ఒత్తిడి చేసే విద్యాసంస్థల అఫిలియేషన్ రద్దు చేయాలని నిర్ణయించింది. అడ్మిషన్ తీసుకున్న తర్వాత వద్దనుకుంటే 5% మినహాయించి 15 రోజుల్లో కట్టిన ఫీజు వెనక్కి చెల్లించాలని ఆదేశించింది.





## టాక్సిక్ గ్లింప్స్ రిలీజ్

గ్లింప్స్ చూస్తుంటే.. యష్ రెట్రో కారులో క్లబ్‌లోకి స్టైలిష్‌గా ఎంట్రీ ఇచ్చాడు. మరోవైపు క్లబ్ లో యూత్ సరదాగా ఎంజాయ్ చేస్తుంటారు. ఆ సమయంలో యష్ ఓ వాటర్ బాటిల్ తీసుకుని అక్కడున్న మహిళపై పోశాడు. మేకింగ్ చూస్తుంటే రెట్రో స్టోరీలా అనిపిస్తోంది. ప్రస్తుతం విడుదలైన గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని కలిగిస్తోంది. ఈ చిత్రానికి మలయాళ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని కెవిఎన్ ప్రొడక్షన్స్ ద్వారా వెంకట్ నారాయణ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో కియారా అద్వానీ, నయనతార నటిస్తున్నారు. ఈ ఏడాది చివర్లో ఈ సినిమా విడుదల కానుంది. ఇది పాన్-వరల్డ్ లెవల్‌లో విడుదల చేయాలని భావిస్తున్నారు. ఈ సినిమాలో హాలీవుడ్ టెక్నీషియన్స్ కూడా పనిచేస్తున్నారు.


## 26న ట్రాక్టర్ మార్చ్‌కి రైతుల పిలుపు

పంజాబ్-హరియాణా సరిహద్దుల్లో నిరసన చేపట్టిన రైతులు ఈనెల 26న దేశవ్యాప్త ట్రాక్టర్ మార్చ్‌కి పిలుపునిచ్చారు. పంటల కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ సహా ఇతర డిమాండ్ల సాధనకు రైతులంతా మార్చ్‌లో పాల్గొనాలని కోరారు. కాగా రైతునేత జగ్జిత్ సింగ్ దల్లేవాల్ సరిహద్దులో తన నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. కేంద్రం దిగొచ్చేవరకు దీక్ష విరమించబోనని స్పష్టం చేశారు. ఆయనకు మద్దతుగా వేలాదిమంది రైతులు ఆందోళన చేస్తున్నారు.

## మహారాష్ట్రలో అన్ని వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరి

మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అన్ని వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరి చేస్తున్నట్లు ప్రకటించింది. టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులకు ఫుల్‌స్టాప్ పెట్టాలని భావిస్తోంది. అటు 'ఒక వాహనం, ఒక ఫాస్టాగ్' విధానాన్ని NHAI పకడ్బందీగా అమలు చేస్తోంది. ఒకే ఫాస్టాగ్ మల్టిపుల్ వెహికల్స్‌కు వాడటం, పలు పాస్టాగ్‌లు ఒకే వాహనానికి వినియోగించడాన్ని అరికట్టడానికి ఈ విధానాన్ని తీసుకొచ్చింది.



## విడాకుల రూమర్లు.. చాహల్ పోస్ట్ వైరల్

భార్య ధనశ్రీతో క్రికెటర్ చాహల్ విడాకుల రూమర్లకు ఇంకా తెరపడటం లేదు. దీనిపై వీరిద్దరూ ఇంతవరకు స్పందించలేదు. అలాగని ఖండించనూ లేదు. అయితే తాజాగా చాహల్ ఇన్‌స్టాలో పెట్టిన ఓ పోస్ట్ వైరల్ అవుతోంది. 'అన్ని శబ్దాల మధ్య నిశ్శబ్దాన్ని వినేవారికి అది ఎంతో అందమైన మెలోడీలా అనిపిస్తుంది' అన్న సోక్రటీస్ మాటలను కోట్ చేశారు. దీంతో చాహల్ పోస్ట్‌కు అర్థమేమై ఉంటుందని అతడి ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు.

## షేక్ హసీనాపై అరెస్ట్ వారెంట్.. పాస్‌పోర్ట్ రద్దు

మాజీ పీఎం షేక్ హసీనా పాస్‌పోర్టును బంగ్లా ప్రభుత్వం రద్దు చేసింది. రిజర్వేషన్లపై చెలరేగిన అల్లర్ల సమయంలో కిడ్నాప్‌లు, హత్యలకు పాల్పడ్డారంటూ ఆమెతోపాటు మరో 11 మందికి ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రైబ్యునల్ సోమవారం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఫిబ్రవరి 12లోగా అరెస్ట్ చేయాలని ఆదేశించింది. దీంతో ప్రభుత్వం ఆమె పాస్‌పోర్ట్‌ను రద్దు చేసింది. బంగ్లాలో అల్లర్ల సమయంలో పారిపోయిన వచ్చిన హసీనా భారత్‌లో తలదాచుకుంటున్నారు.

## ఒక్కొక్కరం కేసీఆర్ లాగా కొట్లాడుదాం..

గ్రామగ్రామాన కథానాయకులను సృష్టిద్దాం

ఈ ఏడాది పోరాట నామ సంవత్సరంగా ముందుకు పోదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఒక్కొక్కరం కేసీఆర్ లాగా కొట్లాడుదాం.. గ్రామగ్రామాన కథానాయకులను సృష్టిద్దాం అని పార్టీ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ డైరీ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ స్పష్టమైన ఆలోచనతో ఉన్నారు. కొత్త కమిటీలు వేసుకోవాలి. సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలి. బూత్ కమిటీ నుంచి గ్రామ, వార్డు, మండల, పట్టణ, జిల్లా, నియోజకవర్గ, అదే విధంగా రాష్ట్ర కమిటీలు వేసుకోవాలి. దాంతో పాటు కొత్త అధ్యక్షుడిని కూడా ఈ ఏడాది ఎంపిక చేసుకోవాల్సి ఉంది. కార్యకర్తలకు శిక్షణ శిబిరాలు పెట్టుకుందాం. 32 జిల్లాల్లో పార్టీ ఆఫీసులను యాక్టివేట్ చేసుకుందాం. జిల్లాల్లోనే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకుందాం. 60 లక్షల మంది సభ్యత్వం ఉన్న పార్టీ మనది. కుటుంబం లాగా ఈ పార్టీకి ఒకరికొకరు అండగా ఉంటూ కాపాడుకుందాం అని కేటీఆర్ పేర్కొన్నారు.తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడుదాం. తెలంగాణ కోసం పుట్టిన పార్టీ కాబట్టి తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా పని చేసే పార్టీ మనది. తెలంగాణలో ఇబ్బంది అనిపిస్తుందట.. ఉమ్మడి రాష్ట్రంలోనే బాగుండేనట అని ముఖ్యమంత్రికి అనిపిస్తుందట.. ఇది మన ఖర్మ. అందుకే తప్పకుండా వందకు వంద శాతం



ఒక్కొక్కరం కేసీఆర్ లాగా కొట్లాడుదాం.. గ్రామగ్రామాన కథనాయకులను సృష్టిద్దాం. అద్భుతంగా ఈ ఏడాది పోరాట నామ సంవత్సరంగా ముందుకు పోదాం అని కేటీఆర్ గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం..

మాదాపూర్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. బుధవారం మధ్యాహ్నం కృష్ణాస్ కిచెన్‌లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. భయంతో హోటల్ సిబ్బంది బయటకు పరుగులు తీశారు. దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు సమాచారం. హోటల్‌కు భోజనం చేసేందుకు వెళ్లిన వారు క్షేమంగా బయటపడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## అటు డాక్టర్.. ఇటు హాట్ హీరోయిన్

టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలా మంది డాక్టర్స్ కమ్ యాక్టర్స్ ఉన్నారు. అటు ఎంబీబీఎస్ చదువుతూ ఇటు హీరోయిన్లుగా వెండితెరపై సందడి చేస్తున్నారు. తెలుగు చిత్రపరిశ్రమలో అందం, అభినయంతో కట్టిపడేస్తున్నారు. తాజాగా ఓ హీరోయిన్ క్రేజీ ఫోటోస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. పైన ఫోటోస్ చూస్తున్నారు కదా.. అందులో కనిపిస్తున్న హీరోయిన్ టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలా ఫేమస్. ఇన్నాళ్లు హీరోయిన్ గా వరుస సినిమాలతో అలరించిన ఆ అమ్మాయి డాక్టర్ అని తెలిసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఇప్పుడిప్పుడే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంటుంది. వరుస ఆఫర్స్ అందుకుంటూ నటిగా ప్రశంసలు సొంతం చేసుకుంటుంది. అలాగే అటు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోటోస్ షేర్ చేస్తుంది. ఇతంకీ ఆ హీరోయిన్ ఎవరో తెలుసా.. ? తనే కామాక్షి భాస్కర్ల. ఇండస్ట్రీలో ఛాలెంజింగ్ రోల్స్ పోషిస్తూ సత్తా చాటుతున్న అచ్చ తెలుగమ్మాయి.

